ప్రజాశక్తి

శుక్రవారం 12 డిసెంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కరకట్ట రూట్లో

ప్రయాణం నరకం

అవనిగడ్డ - విజయవాడ ప్రయాణీకుల్లో అసహనం

బస్సుల నిర్వహణలో ఆర్‌టిసి డిపో తీరుపై ఆగ్రహం

కరకట్టపై బస్సు మొరాయించడంతో మరొక బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

ప్రజాశక్తి-ఘంటసాల

బస్సుల నిర్వహణ లోపం, అధికారుల నిర్లక్ష్యం వెరసి ప్రజా రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో ఆర్‌టిసి సేవలపై ప్రయాణీకుల్లో రోజురోజుకూ తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. సమయపాలన పాటించడంలో పూర్తిగా విఫలమవుతోంది. గంటల తరబడి బస్టాండ్లలో పడిగాపులు కాస్తున్నా, బస్సు ఎప్పుడు వస్తుందో చెప్పే నాథుడే లేడు. రూట్ ఇన్‌స్పెక్టర్లను అడిగినా సరైన సమాధానం రావడం లేదని ప్రయాణీకులు వాపోతున్నారు. దీనికితోడు గుంతల మయమైన రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా ఉందని ప్రయాణీకులు వాపోతున్నారు. అవనిగడ్డ డిపో పరిధిలో పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ముఖ్యంగా అవనిగడ్డ - విజయవాడ మధ్య కరకట్ట రూట్లో రోజూ వేలాది మంది బస్సుల్లో ప్రయాణాలు సాగిస్తుంటారు. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, వైద్యం కోసం వెళ్లే రోగులు ఈ రూట్లోనే ఎక్కువ మంది వెళుతుంటారు. అవనిగడ్డ డిపోకు వచ్చే ఆదాయంలో సింహభాగం ఈ రూట్ నుండే వస్తుంది. ఇంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉన్న రూట్‌ను అభివద్ధి చేయాల్సింది పోయి, డిపో యాజమాన్యం పూర్తిగా గాలికి వదిలేసిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

డొక్కు బస్సులు.. ఎక్స్‌ప్రెస్ బాదుడు

అవనిగడ్డ - విజయవాడ మధ్య తిరిగే బస్సుల నిర్వహణ అత్యంత అధ్వానంగా ఉంది. కాలం చెల్లిన, (మిగతా 2లో)

కిడ్నీ వ్యాధితో మరో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఎ.కొండూరు

మండలంలోని మత్రియా తండా గ్రామ పంచాయతీకి చెందిన బర్మావతు బాలాజీ (47) కిడ్నీ వ్యాధితో బాధపడుతూ గురువారం మరణించాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఐదేళ్లుగా బాలాజీ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. మృతుడు బాలాజీకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఓ కుమారుడు పుట్టుకతో మానసిక, శారీరక వికలాంగుడు. బాలాజీ మృతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, గిరిజన నాయకులు కుమార్ నాయక్ తదితరులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే గిరిజన తండాల్లో స్క్రీనింగ్ పరీక్షలను చేయాలని, కిడ్నీ వ్యాధితో మరణించిన బాలాజీ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. మండలంలో కిడ్నీ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ కిడ్నీ డాక్టర్‌ను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

శ్రద్ధాంజలి

మంచితనం మూర్తీభవించిన పుణ్యశీలి
శ్రీమతి ఉప్పెల రాజేశ్వరి దేవి గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ...
చెరుకు వీరారెడ్డి
రైతుసంఘం సీనియర్ నాయకులు, ఎన్‌టిఆర్‌జిల్లా.
కుమారులు : వెంకటేశ్వరరెడ్డి USA
రాజశేఖర్‌రెడ్డి, జె.ఇ. ఇరిగేషన్
కీ॥శే॥ శ్రీమతి ఉప్పెల రాజేశ్వరి దేవి గారు

కృష్ణా డిఇఒగా సుబ్బారావు బాధ్యతలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిగా యు.వి.సుబ్బారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. తొలుత ఆయన జిల్లా కలెక్టర్ డికె బాలాజీని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఇప్పటివరకు ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారిగా పని చేసిన యు.వి.సుబ్బారావు ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా కృష్ణాజిల్లాకు బదిలీ అయ్యారు. డిఇఒ సుబ్బారావును ఎపి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని డిఇఒ ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొమరగిరి చంద్రశేఖర్, వి.సుందరరామ్, జిల్లా అధ్యక్షులు గౌరీప్రసాద్, కార్యదర్శి అజ్మతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

భవానీ దీక్ష ఇరుముడులను ప్రారంభిస్తున్న దుర్గగుడి చైర్మన్, ఇఒ

భవానీ దీక్షల విరమణ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో శ్రీ విశ్వావసునామ సంవత్సర భవానీ దీక్ష విరమణలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలి రోజున ప్రత్యేక పూజల అనంతరం దుర్గగుడి పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈఓ శీనానాయక్ హోమగుండాలను ప్రారంభించారు. ఇరుముడి పాయింట్ల వద్దకు వెళ్లి మొదటి ఇరుముడిని సమర్పించి అధికారికంగా దీక్ష విరమణ మహోత్సవాలను ప్రారంభించారు. వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో భవానీ దీక్ష విరమణదారులకు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇరుముడులు ధరించిన భవానీల గిరి ప్రదక్షిణకు ఆటంకాలు కలగకుండా ట్రాఫిక్ మళ్లింపుతో పాటు హోల్డింగ్ పాయింట్లు, (మిగతా 2లో)

ముగిసిన అమరావతి బాలోత్సవం

విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో మూడు రోజుల పాటు నిర్వహించిన అమరావతి బాలోత్సవంలో గురువారం ముగింపు సభలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సైన్స్ ప్రదర్శనను తిలకించారు. ... వార్త, చిత్రాలు మధ్య పేజీలో

చెక్క భజన చేస్తున్న చిన్నారులు

శ్రద్ధాంజలి

జననం : 16-09-1949
మరణం : 30-11-2025
కీ॥శే॥ శ్రీమతి ఉప్పెల రాజేశ్వరి దేవి గారు
కనుమూరు, గంపలగూడెం మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా.
జన్మజన్మలకు మరపురాని మహోన్నత మూర్తిగా... ఉన్నతమైన వ్యక్తిత్వంతో అజరామరమైన కీర్తిగాంచి, చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలుకరించే అమృతమూర్తి
కీ॥శే॥ శ్రీమతి ఉప్పెల రాజేశ్వరి దేవి గారి
అకాల మరణం మాకు తీరనిలోటు. భగవంతుని సన్నిధికి చేరిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో అంజలిఘటిస్తూ...
భర్త : ఉప్పెల సత్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
కుమారుడు :
ఉప్పెల సువీణ్ కుమార్ రెడ్డి (USA)
మనుమడు : సహర్ష కేశవ్ రెడ్డి
మనుమరాలు : దీత్య సాయి రెడ్డి
కుమార్తె - అల్లుడు :
జంగా సుష్మాదేవి - నారాయణ రెడ్డి (USA)
మనుమడు : నీహార్ సాయి రెడ్డి
మనుమరాలు : నవ్య సాయి రెడ్డి
పెద్దకర్మ : ది. 13.12.2025 శనివారం కనుమూరు గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును.

నేటి నుంచి కూచిపూడి నాట్య శిక్షణ

ప్రజాశక్తి-మొవ్వ: నాట్యక్షేత్రమైన కూచిపూడిలో శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ (మొవ్వ రోడ్డు)నందు ఈనెల 12 నుంచి 14 వ తారీకు వరకు మూడు రోజులు పాటు నాట్య శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం విశ్రాంత ప్రధాన ఆచార్యులు కళారత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి గురువారం వెల్లడించారు. నాట్యంలో ఆయన దగ్గర ఎంపిఏలో శిక్షణ పొందిన చక్రవర్తులు పవన్ కుమార్, నిహారిక చౌదరిల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు వాగ్గేయకారులు (కేరళ) బెంగళూరు రామ్మూర్తి విరచిత"సంగీత సామ్రాజ్య సంచారిణి"అంశంపై శిక్షణ, కూచిపూడి నాట్య చరిత్ర, పరిక్రమణసిద్ధాంతంపై అవగాహన తరగతులు, డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవానితో సంగీతం, తాళాలుపై శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ తరగతులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ,తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి 50 మంది పైగా విద్యార్థులు హాజరవుతారని వెల్లడించారు.

జూనియర్ అసిస్టెంట్‌కు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-మోపిదేవి: మండల కేంద్రమైన మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న తోట చెన్నకేశవకి పదోన్నతి లభించింది. ప్రభుత్వం బుధవారం దేవదాయ శాఖలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్‌లకి పదోన్నతి కల్పించింది. ఈ పదోన్నతిలో భాగంగా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి దేవస్థానంలో గత కొన్ని సంవత్సరాల నుండి జూనియర్ అసిస్టెంట్లుగా నిర్వహిస్తున్న తోట చెన్నకేశవకు గ్రేడ్ 3 ఈవో ప్రమోషన్ లభించింది. కష్ణా జిల్లాలో గ్రేడ్ 3 ఈవోగా త్వరలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో తాగునీరు, పారిశుధ్య పనులు సజావుగా చేపట్టి ఎక్కడ కూడా వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు చేపట్టాలని, మంజూరైన వివిధ పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వారి చాంబర్లో జిల్లా త్రాగునీరు పారిశుధ్య కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించి స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ ఎంపీ ల్యాండ్ పీఎంఏ జీవై సిఎస్ఆర్ జలజీవన్ మిషన్స్ మూడ డిఆర్‌డిఓ డిఎంఎఫ్సిటీ డిఎంఎఫ్‌టిజెడ్‌పి నిధులతో సచివాలయాలకు, గ్రామపంచాయతీలకు, అంగన్వాడి కేంద్రాలకు, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన వివిధ పనుల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ నిధుల కింద గ్రామపంచాయతీలలో మంజూరైన 956 మరుగుదొడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మంజూరైన సామాజిక పారిశుద్ధ్య సముదాయాల(కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్) నిర్మాణం వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. అలాగే 18 అంగన్వాడీ కేంద్రాలు, 169 ప్రభుత్వ సంస్థలు, 6 జిల్లా పరిషత్ పాఠశాలలు, 82 సంక్షేమ వసతి గహాలలో పారిశుద్ధ్య సముదాయాల నిర్మాణ పనులు వెంటనే మొదలు పెట్టాలన్నారు. గ్రామాల్లోని అన్ని మంచినీటి ట్యాంకుల నీరు కలుషితమై వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్ జెడ్పిసిఈఓ కె. కన్నమ నాయుడు, డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, డిపిఓ డాక్టర్ జె అరుణ, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ నటరాజు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరణ

ప్రజాశక్తి - గుడివాడ: గుడివాడ నియోజకవర్గ అభివద్ధికి నిరంతరం శ్రమిస్తానని ఎమ్మెల్యే రాము వెనిగండ్ల అన్నారు. గురువారం స్థానిక నాగరప్పాడులోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే రాము ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 152 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టిడ్కో గృహాల సమస్యను పరిష్కరిస్తుమన్నారు. మున్సిపల్ కమిషనర్ మనోహార్, తాహాశీల్దార్ కిరణ్, టిడిపి పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు, నాయకులు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబశివరావు, డాక్టర్ గోర్జీ సత్యనారాయణ పాల్గొన్నారు.

పేరు మార్పు / సవరణ

నేను పేరిశెట్టి నాగ ధన లక్ష్మి (లేటు) W/o పేరిశెట్టి నాగ శ్యామ్ కుమార్ (పి.ఎన్.పి. శ్యామ్‌కుమార్) నివాసం : డోర్‌నెం. 2-142, కప్పలదొడ్డిపాలెం, ఆకులమన్నాడు, కృష్ణా జిల్లా.
ప్రస్తుతం నా యొక్క ఆధార్‌లో నా పేరు పేరిశెట్టి నాగ ధన లక్ష్మి గా నమోదు కాబడినది. నా భర్త మరణానంతరం నా పేరు పుట్టింటిపేరు/10వ తరగతి మార్కుల జాబితా ప్రకారం మార్పు చేసుకోగా **వూటుకురి నాగ ధన లక్ష్మి D/o వూటుకురి నాగేశ్వరరావు (Vutukuri Naga Dhana Lakshmi, D/o Vutukuri Nageswara Rao)** గా మార్పు చేయుట జరుగుతుంది. కావున నేటి నుండి నా పేరు **వూటుకురి నాగ ధన లక్ష్మి** గా పిలవబడును. ఆధార్‌లో మార్పు కొరకు

ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో, విజయవాడ
I.A.No. 01/2025 in A.S.No.70/2025
బిట్వీన్:
గిరీష్ పి రూపానీ ...పిటిషనరు/అప్పీలుదారు
మరియు
బండి వెంకట్రావు మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు/రెస్పాండెంట్లు
8వ రెస్పాండెంట్ అడ్రస్సు :
కొమ్మా నాగమణి, భర్త: శ్రీనివాసరావు, డో.నెం.5-78, నిడమానూరు గ్రామం-521104, విజయవాడ రూరల్ మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా.
పై నెంబరు దావాలో 8వ నెంబరు రెస్పాండెంట్ హాజరు నిమిత్తం ది. 09-01-2026వ తేదీన వాయిదా వున్నది. మీకు ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు వున్న యెడల ఆరోజు ఉదయం 10.30 ని॥లకు పై తెలిపిన కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరు గారి ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.
(బై కోర్టు ఆర్డరు)
వాయిదా తేదీ:09-01-2026
ఇట్లు
ఎల్.ఎం. ప్రమోద్ చల్లా, పవన్.కె
న్యాయవాదులు, విజయవాడ.
94922 73757
విజయవాడ, 11-12-2025

ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో, విజయవాడ
I.A.No. 02/2025 in A.S.No.70/2025
బిట్వీన్:
గిరీష్ పి రూపానీ ...పిటిషనరు/అప్పీలుదారు
మరియు
బండి వెంకట్రావు మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు/రెస్పాండెంట్లు
8వ రెస్పాండెంట్ అడ్రస్సు :
కొమ్మా నాగమణి, భర్త: శ్రీనివాసరావు, డో.నెం.5-78, నిడమానూరు గ్రామం-521104, విజయవాడ రూరల్ మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా.
పై నెంబరు దావాలో 8వ నెంబరు రెస్పాండెంట్ హాజరు నిమిత్తం ది. 09-01-2026వ తేదీన వాయిదా వున్నది. మీకు ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు వున్న యెడల ఆరోజు ఉదయం 10.30 ని॥లకు పై తెలిపిన కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరు గారి ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.
(బై కోర్టు ఆర్డరు)
వాయిదా తేదీ:09-01-2026
ఇట్లు
ఎల్.ఎం. ప్రమోద్ చల్లా, పవన్.కె
న్యాయవాదులు, విజయవాడ.
94922 73757
విజయవాడ, 11-12-2025

మొదటిపేజీ తరువాయి

ప్రయాణం నరకం

ఎప్పుడు ఎక్కడ ఆగిపోతాయో తెలియని డొక్కు బస్సులను ఎక్స్‌ప్రెస్ సర్వీసుల పేరుతో తిప్పుతున్నారు. పల్లెవెలుగు బస్సుల కంటే దారుణంగా ఉన్న వీటిలో.. టికెట్ రేట్లను మాత్రం 'ఎక్స్‌ప్రెస్'లకు వసూలు చేసినట్లే వసూలు చేస్తున్నారు. బస్సుల సామర్థ్యం సుమారు 50 అయితే 120 మందిపైకి పైగాకుక్కి, ప్రమాదకరంగా ప్రయాణం చేయిస్తున్నారు.

ఫిర్యాదులు బుట్టదాఖలు.. యాజమాన్యం మొండివైఖరి

డిపో నిర్వహణపై కేవలం ప్రయాణికులే కాదు, ఆర్‌టిసి సిబ్బంది కూడా అసహనంతో ఉన్నారు. సమయానికి బస్సులు నడపడంలో వైఫల్యం, సరైన స్పేర్ పార్ట్స్ లేకపోవడం, డ్యూటీల నిర్వహణలో లోపాలపై అటు సిబ్బంది, ఇటు ప్రయాణీకులు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. ఫిర్యాదులు బుట్టదాఖలు అవుతున్నాయే తప్ప, .. సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని మండిపడుతున్నారు.

ప్రయాణం నరకం

గుంతల రోడ్లపై కిక్కిరిసిన జనంతో, కండిషన్లోలేని బస్సుల్లో ప్రయాణం అంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లడమేనని ప్రయాణీకులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌టిసి ఉన్నతాధికారులు స్పందించి, అవనిగడ్డ డిపో పనితీరును చక్కదిద్దాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

భవానీ దీక్షల విరమణ ప్రారంభం

జల్లు స్నానఘాట్లు , కేసన ఖండనశాలలు, చలివేంద్రాలు వంటి మౌలిక వసతులు కల్పించారు. అమ్మవారి దర్శనం త్వరగా జరిగేలా కెనాల్ రోడ్డులోని వినాయక స్వామి గుడి నుంచి ఘాట్ రోడ్డు మీదుగా ఇంద్రకీలాద్రి వరకు ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భవాని దీక్ష విరమణ జరిగే ఐదు రోజుల పాటు అన్ని ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి తరలివస్తున్న భవానీ యాత్రికుల వాహనాలను బిఆర్‌టిఎస్ రోడ్డులో, హైదరాబాదు వైపు నుంచి వచ్చే భవానీలకు పున్నమిఘాట్ ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం కల్పించారు.

ట్రాఫిక్ కష్టాలు

ట్రాఫిక్ మళ్లింపుతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రజలతో పాటు హైదరాబాదు, గొల్లపూడి వైపు నుంచి నగరంలోకి ప్రవేశించే వాహనదారులు ట్రాఫిక్ సమస్యలతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. కుమ్మరిపాలెం సెంటర్ వద్ద బారికేట్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలు నిలిపివేశారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనదారులు పోలీసులతో వాగ్వాదానికి దిగుతున్నారు. ఉదయం స్కూలు, ఆఫీసులు, వ్యాపారాలు, వివిధ పనుల నిమిత్తం నగరంలోకి రాకపోకలు సాగించే వారిని అనుమతించడంలేదు. గుర్తింపు కార్డులు ఉన్న వ్యక్తుల వాహనాలకు మాత్రమే అనుమతి ఇస్తామంటూ పోలీసులు పేర్కొనడంతో వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు తమ ఉన్నతాధికారులకు విషయాన్ని తెలియజేయడంతో స్కూల్, ఆఫీస్ సమయాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పడంతో ద్విచక్ర వాహనదారులను అనుమతించారు.

కార్పొరేషన్ రుణాల చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా ఇచ్చే అరుంధతి సూక్ష్మ రుణ పథకం, వశిష్ట సూక్ష్మ రుణ పథకం ద్వారా ఇచ్చే రుణాలకు సంబంధించి మూడు లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులైన అక్కిపెద్ది వెంకట విజయలక్ష్మి, పెనుమర్తి వెంకట సాయికృష్ణలకు వర్ల కుమార్ రాజా గురువారం తన చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, ప్రముఖ డాక్టర్ భార్గవి,నాయకులు పెద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో, విజయవాడ
A.S.No.70/2025
బిట్వీన్:
గిరీష్ పి రూపానీ ...పిటిషనరు/అప్పీలుదారు
మరియు
బండి వెంకట్రావు మరియు ఇతరులు
...రెస్పాండెంట్లు
8వ రెస్పాండెంట్ అడ్రస్సు :
కొమ్మా నాగమణి, భర్త: శ్రీనివాసరావు, డో.నెం.5-78, నిడమానూరు గ్రామం-521104, విజయవాడ రూరల్ మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా.
పై నెంబరు దావాలో 8వ నెంబరు రెస్పాండెంట్ హాజరు నిమిత్తం ది. 09-01-2026వ తేదీన వాయిదా వున్నది. మీకు ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు వున్న యెడల ఆరోజు ఉదయం 10.30 ని॥లకు పై తెలిపిన కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరు గారి ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.
(బై కోర్టు ఆర్డరు)
వాయిదా తేదీ: 09-01-2026
ఇట్లు
ఎల్.ఎం. ప్రమోద్ చల్లా, పవన్.కె
న్యాయవాదులు, విజయవాడ.
94922 73757
విజయవాడ, 11-12-2025

మహారాజశ్రీ మోటార్ ఆక్సిడెంట్స్ క్లెయిమ్ ట్రిబ్యునల్ (స్పెషల్ జడ్జి పర్ ట్రయిల్ అఫ్ కేసెస్ అండర్ SCs/STs,(POA) యాక్ట్ కమ్ మూడవ అదనపు జిల్లా జడ్జి) ఖమ్మం
MVOP No.167 / 2025
బిట్వీన్
కురెల్లి చింటు ... క్లెయిమ్ పిటిషనర్
మరియు
1.తాటి శ్రీనివాసులు
2. షేక్ ఫాతిమున్నిసా
3. ది చోళ జనరల్ ఇన్సురేన్స్ కంపెనీ లిమిటెడ్, విజయవాడ ..... రెస్పాండెంట్స్
టు
రెస్పాండెంట్ నెం -2
షేక్ ఫాతిమున్నిసా, భర్త: బాజీ, వయస్సు: అడల్ట్, వృత్తి: ఓనర్ అఫ్ ది లారి బేరింగ్ నెం. AP 16-TH-1675, నివాసం: ఇంటి నెంబర్ 5-33, మల్లేముడి వారి వీధి, రామవరపాడు, విజయవాడ రూరల్, యన్. టి. అర్ జిల్లా. ఆంధ్రప్రదేశ్.
నోటీసు
పైన తెలిపిన క్లెయిమ్ పిటీషనర్ మీపై మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్ రాబట్టు కొనుటకై పైన తెలిపిన కోర్టు (మహారాజ శ్రీ మోటార్ ఆక్సిడెంట్స్ క్లెయిమ్ ట్రిబ్యునల్ (స్పెషల్ జడ్జి పర్ ట్రయిల్ అఫ్ కేసెస్ అండర్ SCs/STs, (POA) యాక్ట్ కమ్ మూడవ అదనపు జిల్లా జడ్జి) : ఖమ్మం నందు MVOP నెం 176 ఆఫ్ 2025 దాఖలు చేసియున్నారు. అట్టి MVOP లో మీ హాజరు కొరకు ది.22/12/2025న కోర్టు వాయిదా ఉండి వున్నది. కావున ఆ రోజు మీరు స్వయముగా కాని లేక మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై జవాబు చెప్పుకోనుటకు పైన తెలిపిన కోర్టు యందు ఉదయం 10:30 ని.లకు హాజరు కాగలరు, లేని ఎడల మీ పరోక్షములో తీర్పు ఇవ్వబడునని తెలియ జేయడమైనది.
// కోర్టు వారి అనుమతితో//
ఖమ్మం
తేది 11-12-2025
ఉబ్బన రామకృష్ణ, న్యాయవాది, ఖమ్మం. సెల్ 9849512963

COURT NOTICE
Notice to Show Cause (General Form)
IN THE HIGH COURT OF JUDICATURE OF ANDHRA PRADESH AT :: HYDERABAD
(Special Original Jurisdiction)
BETWEEN:
Dr. Kotha Shiva Babu, Zaheerabad, Medak District ...Petitioner.
AND
Pasupula Kesava Rao and others ...Respondents
To
Y.Swamy Babu, s/o. Venkat Ram Subba Rao,R/o.Kesarapallyvillage, Ganna varam Mandal, Krishna District
Whereas the petitioner/3 rd party has filed the CRP No.534/2020 seeking to set aside the orders in EP No.23/2014 in OS No.84/2012 dt:13-06-2016 including sale of the EP schedule property on 05-12-2016 and consequen tial notice DT:21-01- 2020 on you i.e., the 2 nd respondent for delivering the schedule property in EA No.28/2019 in EP No.23/2014 in OS No.84/2012 on the file of Senior Civil Judge, Gannavaram. Whereas the petitioner 3 rd party is contending that by the date of attachment and by the date of sale in court auction you the JDR has no saleable interest over the attached auctioned house property. But the auction sale is proceeded with the petitioner is questioning the same by filing the CRP.
Take notice that you have any cause to show while the said application should not be granted you should appear with your proofs before the Hon'ble High Court on **20 th day of December, 2025** on which date the CRP will be heard and determined. Notice of show cause published by order of the Hon'ble High Court dt: 26-11-2025. EP schedule property bearing door no.2-1A in R.S.No.203/2 situated at Kesalapally Gram Panchayath, Gannavaram Mandal and SRO, NTR Krishna District. Hearing Date : **20-12-2025**
B.CHINNAPA REDDY,
Advocate,
H.No.13-6-434/D/8, Jyothi Nagar, Mehdipatnam Ring Road, HYDERABAD-8
COUNSEL FOR THE PETITIONER
HYDERABAD
DATED : 10-12-2025

డిజిటల్ పాలనలో మొదటి స్థానం అభినందనీయం : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : డిజిటల్ పాలనలో రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మొదటి స్థానంలో నిలిచి అందరికీ ఆదర్శప్రాయులయ్యారని సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల పనితీరుపై ర్యాంకులు ప్రకటించారు. అందులో కృష్ణా జిల్లా కలెక్టర్ మొదటి స్థానంలో నిలిచారు. జిల్లా కలెక్టర్ 1,482 ఈకార్యాలయ దస్త్రాలు స్వీకరించగా అందులో 1,469 దస్త్రాలను వేగవంతంగా పరిష్కరించారు. సగటు స్పందన సమయం 14 గంటల 42 నిమిషాలుగా నమోదయింది. ఈ డిజిటల్ పాలనలో కృష్ణాజిల్లా అందరికీ ఆదర్శంగా నిలిచింది .ఈ నేపథ్యంలో సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులందరూ జిల్లా కలెక్టర్‌ను శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తన వద్దకు వచ్చిన ఏ దస్త్రము ఎక్కువ కాలం ఉంచుకోకుండా సత్వరమే పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు.సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డ్వామా , డిఆర్‌డిఏపిడి లు శివప్రసాద్, హరిహరనాథ్, జడ్పీ సీఈఓ కే. కన్నమ నాయుడు, రహదారులు భవనాల ఈఈ లోకేష్, డీఈవో సుబ్బారావు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి పాల్గొన్నారు.

ఎస్‌బిఐ బందరు సర్కిల్‌కు జాతీయస్థాయిలో ప్రథమ స్థానం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : భారత దేశ స్థాయిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 600 సర్కిల్స్ పరిధిలో నిర్వహించిన సర్కిల్ పనితీరులో మచిలీపట్నం రీజియన్ మొదటి స్థానం పొందిందని ఎస్బిఐ విశ్రాంత ఏజిఎం ఎల్.ఎస్ఎస్ వి.డి హనుమంతరావు అన్నారు. గురు వారం ఈ ఘనత సాధించడానికి ప్రధాన కారకులు అయిన మచిలీపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ బ్యాంకింగ్ ఆఫీస్ ఏజీఎం సరిపల్లి సుబ్రహ్మణ్యం కు మచిలీపట్నం లేడీ యాంప్తుల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ మచిలీ పట్నం వంటి ప్రాంతంలో నిరంతరం సేవలందిస్తూ అన్ని పథకాలలో గుర్తింపు పొంది దేశ స్థాయిలో మచిలీపట్నం సర్కిల్ ప్రథమ స్థానం పొందటం ఎంతో అదష్టం అని అన్నారు. సన్మాన గ్రహీత మచిలీపట్నం రీజియన్ ఏ.జీ.ఎం సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అంకితభావంతో చదువుకోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మి ఇతర అధ్యాపకులు, విద్యా ర్థులు, కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యంను సన్మానించారు.

మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి- నందివాడ : మత్తు పదార్థాలకు బానిసలు అయితే ఆరోగ్యం దెబ్బతినడమే కాక, సమాజంలో గౌరవం కూడా కోల్పోతామనిసిఐ సోమేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాడ్ టచ్ సంఘటనలు ఎదురైనపుడు ఎలా స్పందించాలి, సైబర్ మోసాలకు బలికాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన కల్పించారు. తెలిసి తెలియని వయసులో సరదాకు మొదలుపెట్టిన మత్తు పదార్థాల వాడకం, తరువాత భవిష్యత్తు అంధకారంగా మారేవరకు వదలవని, వాటికి దూరంగా ఉండాలన్నారు. ఎస్సై శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడం లేదు

- కౌలు, రైతు సంఘాల నాయకుల ఎదుట కౌలు రైతు మోహనకృష్ణ ఆవేదన

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం అయ్యంకి గ్రామంలో బుధవారం దాన్యపురాసులపై కుటుంబ సభ్యులతో ఆత్మహత్యకు పాల్పడిన కౌలు రైతు రాజులపాటి మోహనకృష్ణను కౌలు రైతు సంఘం, రైతు సంఘం జిల్లా నాయకులు రైతును పరామర్శించి అతను కౌలు సాగుచేసిన 10.50 ఎకరాల ఆరబెట్టిన ధాన్యాన్ని నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజులపాటి మోహనకృష్ణ నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత 16 రోజుల నుండి పట్టాలపై ధాన్యాన్ని ఆరబెడుతు న్నానని రోజుకి పట్టాలు, కూలీ ఖర్చులు 3500 రూపాయలు అవుతున్నాయని రైతు సేవా కేంద్రం, ఇతర మిల్లర్లను అడిగినా తగిన గిట్టుబాటు ధర రానందున బాధతో మంగళవారం పురుగుమందు తాగి చనిపోవ డానికి సిద్ధమైనట్లు తెలిపారు. ధాన్యం తేమ శాతం 16.5 ఉన్న 1250 నుంచి 1300 అడుగుతున్నారని, మరోపక్కతాను కౌలు చేస్తున్న పొలం యజమానులు మాత్రం ప్రభుత్వం ప్రకటించిన 1777 రూపాయలు తమకు చెల్లించాల్సిందేనని పట్టుబడుతున్నాన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న కౌలు, రైతు సంఘం నాయకులు

కావున ఈ స్థితిలో అప్పుల పాలై జీవించడం కంటే చనిపోవడం మేలని ఆత్మహత్యకు ప్రయత్నించానని ఆవేదనతో చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కోసూరు శివనాగేంద్రం, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టీవీ లక్ష్మణస్వామి, కష్ణాజిల్లా కౌలు సం ఘం సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, జిల్లా రైతు సంఘం నాయకులు చిక్కవరపు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. గురువారం అవనిగడ్డ లోని శ్రీ రాజరాజేశ్వరి సమేత రాజశేఖర్ స్వామి ఆలయం ధర్మకర్తల మండలి చైర్మన్ ఘంటసాల రాజమోహన్రావు (కన్నయ్య), అవనిగడ్డ గ్రామదేవత శ్రీలంకమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల మండలి నూతన చైర్మన్గా అన్నపరెడ్డి వెంకటస్వామి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా లలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత లభించి, అన్ని కులాల సమహారంగా ధర్మకర్తల మండలి ఏర్పడిందని తెలిపారు. ఈ సందర్భంగా తోలుతా రాజశేఖర్ స్వామి ఆలయం వద్ద జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ గంటసాల రాజమోహన్రావు , సభ్యులు చేత, అనంతరం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

శ్రీలంకమ్మ అమ్మవారి దేవాలయం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి వెంకటస్వామి, సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, అగ్నికుల క్షత్రియ అభివద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకష్ణ, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి. వెంకటేశ్వరరావు, నియోజకవర్గ యువ నాయకులు మండలి. వెంకట్ రామ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు స్మార్ట్‌ఫోన్లు అందజేత

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో పామర్రు వర్ల కుమార్ రాజా ప్రధాన, మినీ అంగన్వాడీ కార్యకర్తలకు 5జీ సెల్‌ఫోన్లను లాంఛనంగా అందజేశారు. ఈ స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యకర్తల పనిభారాన్ని తగ్గించి, వారికి సాంకేతిక బలాన్ని అందించడానికి ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి, సత్య శ్రీ, కొడాలి ఉమాదేవి,జయ శ్రీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** అంగన్వాడీ వ్యవస్థను బలో పేతం చేస్తూ, కార్యకర్తలకు ప్రభుత్వం విశేష ప్రోత్సాహం అందిస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఘంటసాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఘంటసాల మండలంలో మినీ అంగన్వాడీల నుంచి మెయిన్ అంగన్వాడీలుగా అప్‌గ్రేడ్ అయిన కేంద్రాల కార్యకర్తలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ధవీకరణ పత్రాలను అందజేశారు. అలాగే, మొవ్వ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొత్తం 185 మంది అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, ఐసీడీఎస్ సీడీపీఓ ప్రసన్న విశ్వనాథ్, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వీరమాచినేని సత్య ప్రియలలిత, పాల్గొన్నారు.

నేడు గన్నవరం బాలోత్సవం

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం) : ఈనెల 12వ తేదీన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గన్నవరం నాలుగో బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గన్నే వెంకట్రావు తెలిపారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి బాలోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. బాలల సమయానికి వేదిక వద్దకు చేరుకోవాలని ఆయన కోరారు.

కెయులో ప్రాంగణ ఎంపికలకు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి- మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివ ర్సిటీలోని ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికల కోసం శిక్షణా తరగతులను గురు వారం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ప్రారంభించారు. రిలయన్స్ ఫౌండేషన్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు కోనేరు శౌర్య, రత్న ప్రసాద్ వారి సాంకేతిక నిపుణులు దశరథ, ఒమర్ అన్సారి లు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరించనున్నారు. ఉదయం వర్సిటీలో ప్రారంభమైన ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే రాంజీ మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతుల అనంతరం రిలయన్స్ ఆధ్వర్యంలోనే ప్రాంగణ ఎంపికలు కూడా చేపడతారరన్నారు. అవే కాకుండా మరో రెండు వారాల్లో కొన్ని బహుళ జాతి సంస్థలను ప్రాంగణ ఎంపికల కోసం తీసుకొస్తున్నామని దానికి కావలసిన నైపుణ్యం, శిక్షణతో సంసిద్ధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఇంజనీరింగ్ కళాశాల డీన్, వర్సిటీ ప్రాంగణ ఎంపికల డైరెక్టర్ ఆచార్య వై కె సుందర కృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్, ఎంసీఏ విద్యార్థులకు ఈనెల 11 నుండి 17 వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ మీద, తదుపరి బీఫార్మసీ, పీజీ విద్యార్థులకు లైఫ్ అండ్ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ మీద శిక్షణా తరగతులు

మాట్లాడుతున్న కెయు విసి కె. రాంజీ

జరుగుతాయన్నారు .ఈ కార్యక్రమంలో ప్రాంగణ ఎంపిక సమన్వయకర్త డా కిషోర్, డా అలీ మీర్జా, విజయ్ శేఖర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎపి టెట్ పరీక్షలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఏపీ టెట్ 2025 పరీక్షలు రెండు సెషన్లలో గురువారం ప్రశాంతంగా కొనసాగాయని జిల్లా విద్యాశాఖాధికారి యువి. సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలలో మొత్తం1,923 మంది అభ్యర్థులు కేటాయించగా, 1,784 మంది హాజరయ్యారన్నారు. 139 మంది అభ్యర్థులు గైర్హాజ రయ్యారన్నారు. మొత్తం జిల్లాలో సగటు హాజరు 93.48 శాతంగా ఉందని తెలిపారు.

కొరమేను సాగు యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలం లోని తమ్మలంపాడు గ్రామంలో కొరమేను చేపల సాగు చేయటానికి సిద్ధం చేసిన యూనిట్‌ను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొరమేను చేపలను సాగు చేయటానికి ప్రభుత్వం 4 లక్షల 40 వేల రూపాయలు రుణంగా అందించిందన్నారు. అదే కాకుండా పచ్చళ్ళు, బెల్లం టీ, తదితర యూనిట్లను అనుభవం ఉన్న వ్యక్తులు ముందుకు వచ్చి డ్వాక్రా గ్రూపుల ద్వారా స్థానిక వెలుగు కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని బ్యాంకు ద్వారా రుణాలు పొందాలని సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన మూడు సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామంలో మూడు చక్రాల బ్యాటరీ ట్రై సైకిల్‌లను వికలాంగులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె ఉమాదేవి, తహసిల్దార్ బి శ్రీను నాయక్, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుధాకర్, వెలగలేటి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ స్వాతి పాల్గొన్నారు.

రహీంతుల్లా మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు : యుటిఎఫ్

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం గ్రామంలో యుటీఎఫ్ టీచర్స్ యూనియన్ నాయకుడిగా, ఉర్దూ టీచరుగా దీర్ఘకాలం పని చేసి ప్రజల మన్నన పొందిన నాయకుడు క్యాయం రహీంతుల్లా మృతి ప్రజా ఉద్యమాలకు లోటని గన్నవరం యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ రహీంతుల్లాకు గత 30 సంవత్సరాలు నుండి ప్రజా ఉద్యమాలలో పని చేసిన అనుభవం ఉందన్నారు. ఈయనకు ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు. పెద్ద కుమారుడు అజింతుల్ల కూడా విద్యార్థి సంఘ ఉద్యమంలో ఉన్నారు. రహీంతుల్లా మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం ములపర్రు గ్రామంలో మండల పరిషత్ ప్రాదమికోన్నత పాఠశాలలో 11.00 లక్షల విలువగల అదనపు తరగతి గదుల నూతన భవనం, చిన్న తుమ్మిడి గ్రామంలో మండల పరిషత్ ప్రాదమికోన్నత పాఠశాలలో 11.00 లక్షల విలువగల అదనపు తరగతి గదుల నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారులు ముల్లపరు సర్పంచ్ బొడ్డు మంగమ్మ, మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు పాల్గున్నారు..

శ్రీశ్రీనివాస విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి ఉయ్యూరు : ఏజీఅండ్‌ఎస్‌ఎస్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక, సాహిత్య, విజ్ఞాన పోటీల్లో శ్రీశ్రీనివాస అక్షరాలయం విద్యార్థులు ప్రతిభ కనపరచి పలు విభాగాల్లో ప్రతిష్టాత్మక స్థానాలు సాధించి బహుమతు లుగెలుచుకున్నారు. ఫోక్ డ్యాన్స్లో కె. రిషిత, సుష్మ సుదర్శన్, డి.లీలసాయి, ఆర్. త్రిపుర, బి.జాస్మిత దుర్గ, టి.భావిక, కె. పావని, వి. నాగలక్ష్మి ద్వితీయ స్థానం సాధించారు. వ్యా సరచన పోటీలో షబినా నాల్గవస్థానం, క్విజ్లో ఆదిలా తబస్సుం, అమీన్, అఖిల్ రెడ్డి నాల్గవ స్థానం గెలుచుకుని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చేతుల మీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు, నగదు బహుమతులు అందుకున్నారు. ఈసందర్భంగా పాఠశాలలో గురు వారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధినేత పరుచూరి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ నీలి మ, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లా
శుక్రవారం
12 డిసెంబర్ 2025

ముగిసిన అమరావతి బాలోత్సవం

● 16 వేలకు మందికిపైగా విద్యార్థులు భాగస్వామ్యం

ప్రజాశక్తి – విజయవాడఅర్బన్ : విద్యార్థులలో సృజనాత్మక వెలుగుతీరేందుకుగాను గత మూడు రోజుల నుంచి జరుగుతున్న అమరావతి బాలోత్సవం 8 వ పిల్లల పండుగ ఘనంగా ముగిసింది. తొలి రోజు పోటీలను రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ప్రారంభించారు. అకడమిక్, కల్చరల్ విభాగాలలో మూడు రోజుల పాటు బాలోత్సవ్ వేదిక సిద్ధార్థ కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. విద్యార్థులు... తల్లి దండ్రులు.. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులతో పండుగ వాతావరణం కనిపించింది. సీనియర్స్, జూనియర్స్ విభాగంలో మొత్తం 40 అంశాలలో పోటీలు జరిగాయి. ప్రధానంగా కల్చరల్ విభాగంలో విద్యార్థులు ఒకరిని మించి మరొకరు పోటీ పడుతూ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. జానపద నత్యాలు. జానపద గీతాలు, కోలాటం, దేశభక్తి గీతాలు పోటీలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సారి రికార్డు స్థాయిలో 16500 మంది విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొన్నారు. ముఖ్యంగా జన పద నత్యాలు పోటీలలో సుమారు 180 కి పైగా జట్లు పాల్గొన్నారు. ఈ పోటీలు ఉదయం నుండి సాయంత్రం వరకు జరుగుతూనే ఉన్నాయి. గురువారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ప్రముఖ విద్యా వేత్త ,మాజీ శాసన మండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. బాలోత్సవ్ 8వ పిల్లల పండుగ విజయవంతంగా జరగడంతో వచ్చే ఏడాది 9వ పిల్లల పండుగ ఘనంగా విద్యార్థులను అందరినీ కలుపుకొని నిర్వహిస్తామని బాలోత్సవ్ ప్రార్థన కార్యదర్శి కొండలరావు ప్రకటించారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి మైలవరం : మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ అన్నారు. మైలవరం మండలం గణపవరం జడ్పీ హైస్కూల్లో వంట కార్మికురాలు గత ఏడాది మరణించడంతో ఆమె కుమారుడి తిరుపతిరావును మధ్యాహ్నం భోజనం కార్మికుడిగా పనిచేస్తున్నారు. తిరుపతిరావు భార్య అదే పాఠశాలలో వంట సహాయకురాలుగా పని చేస్తున్నారు. ఇటీవల కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు తమ పార్టీ వారు కాదని తిరుపతిరావును విధుల నుండి తప్పించారు. దీంతో తిరుపతిరావు గురువారం ఎంఈఓ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. వీరికి సంఘీభావం తెలిపిన సిఐటియు నాయకులు సుధాకర్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు రాజకీయ కక్షలు కట్టి వారిని విధుల నుండి తొలగించటం అన్యాయమన్నారు. అధికారులు జోక్యం చేసుకొని మధ్యాహ్న భోజన కార్మికులను యధావిధిగా కొనసాగించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ బాలుకు అందజేశారు.

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని మద్దులపర్వ గ్రామంలో అక్రమంగా మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఆర్అండ్‌బి రహదారి పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా మంగళవారం నుంచి మట్టి తవ్వకాలు బహిరంగంగా కొనసాగుతున్నాయి. ఈ విషయమై రెవెన్యూ అధికారులను వివరణ కోరగా తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపి చేతులు దులుపుకున్నారు.

రోడ్లు నిర్మించాలి

ప్రజాశక్తి- చందర్లపాడు : చందర్లపాడు మండలం తోటరావులపాడు గ్రామంలో రాజకీయాలకతీతంగా సిసి రోడ్లు వేయాలని డిమాండ్ చేస్తూ తోటరావులపాడు గ్రామానికి చెందిన రైతు పుచ్చకాయల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తోటరావులపాడు గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం చందర్లపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటరావులపాడు పంచాయతీ అనుమతులు, రికార్డులు ఉన్నప్పటికీ అధికారులు రోడ్లు వేయకుండా తాత్సర్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తోటరావులపాడు గ్రామంలో అంతర్గత రహదారులు వేయాలని డిమాండ్ చేశారు.

మానవత్వం చాటుకున్న వికాస్ విద్యా సంస్థల చైర్మన్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామానికి చెందిన వికాస్ కళాశాల విద్యార్థిని గుడిపూడి గాయత్రి. ఇటీవల అనారోగ్యానికి గురైంది. దీంతో నిరుపేద కుటుంబమైన గాయత్రికి వైద్య ఖర్చుల నిమిత్తం వికాస్ విద్యాసంస్థల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది కలిసి రూ.1,60,000లు గాయత్రి కుటుంబ సభ్యులకు వికాస్ విద్యాసంస్థల చైర్మన్ ఎన్ నర్సిరెడ్డి గురువారం అందజేశారు. గాయత్రి త్వరగా కోలుకోవాలని ఆయన కోరారు. ఇంతటి దాతృత్వాన్ని చాటుకున్న కళాశాల యాజమాన్యాన్ని గాయత్రి కుటుంబ సభ్యులుతోపాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం కళాశాల ప్రిన్సిపల్ దాకారపు శ్రీనివాసరావు, విసన్నపేట కాలేజీ ప్రిన్సిపల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నిబద్ధతతో సేవలందించాలి - ఇన్చార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతులకు సేవలు అందించడంలో నిబద్ధతతో పని చేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారు లకు, సిబ్బందికి సూచించారు. తిరువూరు ఆర్‌డీవో కె.మాధురితో కలిసి విస్సన్నపేట, గంపలగూడెం, పెదకొమిర గ్రామాల్లో ఆమె గురువారం పర్యటించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతు సేవా కేంద్రాలను సందర్శించి రైతులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇలక్కియ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగు తోందని, రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-నందిగామ : ఏపిఎన్‌జిఒ నందిగామ తాలుకా యూనిట్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గురువారం జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన వి. నాగార్జున రావు, సహాయ ఎన్నికల అధికారి సిహెచ్. మధుసూదనరావు, ఎన్నికల పరిశీలకులు రాటకొండ. శ్రీనివాస రావు తెలిపారు. అధ్యక్షునిగా షేక్. బషు, కార్యదర్శిగా గామాలపాటి శ్రీనివాసరావు, సహ అధ్యక్షునిగా ఎం.బిక్షాలు, ఉపాధ్యక్షులుగా వి.యలమందయ్య, కె.నవీన్, (ట్రెజరీ డిపార్టుమెంటు), కె.సురేష్, ఎస్.నరేష్, మహిళ ఉపాధ్యక్షురాలిగా ఎండి. ఇష్రత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎం.సాయి రాం, జాయింట్ సెక్రెటరీగా వై.వీరపాల్, కొల్లి. నరేష్, ఎస్.రమేష్, బి.శ్రీనివాస్ నాయక్, వుమెన్ సెక్రటరీగా బి.పద్మావతి, కోశాధికారిగా ఎండి.అబ్దుల్ షరీఫ్, ఎ.రమేష్ డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైనట్లు తెలిపారు.

బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- విజయవాడ సిటీ: గురువారం ప్రారంభమైన భవాని దీక్షల విరమణ కార్యక్రమ నేపథ్యంలో పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి భవానీ దీక్షా విరమణ బందోబస్త్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మోడల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుండి సి.సి.కెమెరాల ద్వారా స్నాన ఘాట్ లను, క్యూలైన్స్, పార్కింగ్ ప్రదేశాలను, కేశఖండన శాల, హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి బందోబస్త్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.అదే విధంగా డ్రోన్ కెమెరాల ద్వారా గిరిప్రదక్షణ ఏరియాలను పర్యవేక్షించడం జరిగింది. అనంతరం హోమాగుండాలను, విరుముడి స్టాల్స్ మరియు ప్రసాదం కౌంటర్లను స్వయంగా పరిశీలిస్తూ అధికారులను, సిబ్బందికి తగు సూచనలిస్తూ అప్రమత్తం చేశారు.

అసైన్డ్ భూములు పేదలకు పంచాలి

ప్రజాశక్తి-మైలవరం : అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను పేదలకు పంచాలని, నివాస గృహాల కోసం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ డిమాండ్ చేశారు. పేదలు, భూ బాధితులతో కలిసి గురువారం మైలవరం తహశీల్దార్ అబ్దుల్ దర్గాకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కోట కళ్యాణ్ మాట్లాడుతూ అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను పేదలకు ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, నేటికీ ఆ హామీ నెరవేరలేదన్నారు. అక్టోబర్ 10న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అసైన్డ్ భూములను 99 సంవత్సరాలు లీజుకిస్తూ చట్టం చేసిందని, దీనివల్ల పేదల చేతిలో ఉన్న భూములు పెద్దల చేతుల్లోకి వెళ్లిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అసైన్డ్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం, రెడ్డిగూడెం తిరువూరు, అప్పలగూడెం, వత్సవాయి తదితర మండలాల్లో అసైన్ భూములు ఉన్నాయని, అర్హులైన పేదలకు ఆ భూములను పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు లంక వెంకటేశ్వరరావు, కోట సురేష్, ప్రసాద్ రావు, ముత్తయ్య, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యం నివారణపై అవగాహన

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో రేడియంట్ హైస్కూల్ విద్యార్థులు గురువారం కాలుష్యం దాని తీవ్రత, నివారణపై వీధి నాటకం, నృత్య ప్రదర్శన ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూ కాలుష్యం, శబ్ద కాలుష్యంపై నాటకాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో రేడియంట్ హైస్కూల్ విద్యార్థులు కాలుష్య నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపల్ అవుతు మధుసూదన్ రెడ్డి, కరస్పాండెంట్ అవుతు అనురాధ, ఇంచార్జ్ షేక్ నూర్జహాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరులపాడు ఖాజీగా కరీముల్లా

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన షేక్ కరీముల్లాను మండల ఖాజీగా ప్రభుత్వం నియమించింది. ఖాజీగా నియామకపు పత్రాన్ని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం కరీముల్లాకు అందజేశారు. తనను ఖాజీగా ఎంపిక చేసినందుకు తంగిరాల సౌమ్యకు, కంచికచర్ల, వీరులపాడు మండలం నాగార్జునసాగర్ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కాపా రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

హక్కులను వినియోగించుకోవాలి : జెవివి

ప్రజాశక్తి - తిరువూరు : సమానత్వపు హక్కు, జీవించే హక్కు, వివక్ష రహిత హక్కులను మనకు రాజ్యాంగం కల్పించిందని, అలాగే అసౌకర్యంగా అనిపించే పనులను నిర్మొహమాటంగా తిరస్కరించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని జన విజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్ అన్నారు. రాజ్యాంగం మనకు అనేక హక్కులు కల్పించిందని, వాటిని ఉపయోగించుకోవాలని, వాటితో పాటు సూచించిన కొన్ని విధులను కూడా పాటించాలన్నారు. ఏ.కొండూరు కస్తూరిబా గాంధీ విద్యాలయంలో జనవిజ్ఞాన వేదిక సమతా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన మానవ హక్కుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు జి వంశీ, సమతా కన్వీనర్ వి.తేజశ్విని, సభ్యులు సుప్రియ, పాఠశాల ఇన్ ఛార్జ్ బి శిరీష తదితరులు పాల్గొన్నారు.

డస్ట్ బిన్లు పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : పట్టణ పరిశుభ్రత కోసం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చొరవతో పారిశుద్ధ్య కార్మికులకు తడి, పొడి చెత్త డస్ట్‌బిన్లు అందజేశారు. గురువారం నందిగామ పురపాలక సంఘం పరిధిలో పట్టణ పరిశుభ్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో పారిశుద్ధ్య విభాగానికి అవసరమైన డస్ట్ బిన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో గురువారం సెమీ క్రిస్మస్ నిర్వహించారు. పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరై క్రిస్టస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు బోధనలు ప్రతి మనిషికి మార్గదర్శకంగా ఉంటాయని, వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సదర్భంగా పాస్టర్స్ ఫెలోషిప్ తరపున ఎమ్మెల్యే సౌమ్యను సన్మానించారు.

14న దశవర్ష విజయ శంఖారావం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శివశక్తి ఆధ్యాత్మిక సంస్థ పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దశవర్ష విజయ శంఖారావం నిర్వహిస్తున్నామని శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కరుణాకర్ సుగ్గున, ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి కళ్యాణ్ కుమారులు తెలిపారు. డిసెంబర్ 14న కేతనకొండ నేతాజీ స్కూల్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ కార్యక్రమంలో మహా సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కరుణాకర్ సుగ్గున, ప్రధాన కార్యదర్శి చెట్టిపల్లి కళ్యాణ్ కుమారు ఇబ్రహీంపట్నం సమీపంలోని కేతనకొండలో జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు గురువారం స్టడీ మెటీరియల్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె.బాబా సాహెబ్ గురువారం పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ ఆంగ్ల ఉపాధ్యాయులు ఎం.రాం ప్రదీప్ సౌజన్యంతో విద్యార్థులకు మెటీరియల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఎస్.వి.బి.రాజేంద్ర ప్రసాద్, ఎస్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-ఉంగుటూరు : తేలప్రోలులోని ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 4వ రోజు సేవా కార్యక్రమాలతో పాటుగా సామాజిక బాధ్యత భావనను పెంపొందించే లక్ష్యంతో విద్య ప్రాముఖ్యత ను వివరిస్తూ అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యకు దూరంగా ఉన్నవారిని విద్యావ్యవస్థలోకి తీసుకురావడం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్య ప్రాముఖ్యతను వివరించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో చిన్న పిల్లల కోసం వినోదాత్మక క్రీడా పోటీలను నిర్వహించారు. ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలకు విజేతలైన వారికి బహుమతులు అందజేశారు.పాఠశాల ఉపాధ్యాయులు జె. దుర్గా, కె.వి. నాగబాబు మరియు గ్రామ సర్పంచ్ వి. నాగరాజు పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు నగదు అందజేత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సంఘంలో అప్పుదారులు అయి ఉండి ఇటీవల కాలంలో మృతిచెందిన బడే నాంచారమ్మ కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు నగదు మట్టి ఖర్చుల నిమిత్తం గురువారం సంఘ చైర్ పర్సన్ బొలిశెట్టి విఠల్ రావు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈఓ మత్తి అర్జున రావు, పర్సన్ బడే శ్రీనివాసరావు, సంఘ సిబ్బంది చీరాల నరసింహమూర్తి, కడవకొల్లు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి టోల్ ప్లాజా వద్ద గురువారం సాయంత్రం మోపిదేవి ఎస్ఐ గౌతమ్ కుమార్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగముగా సుమారు 50 వాహనాలను తనిఖీ చేసి అందులో డాక్యుమెంట్స్ సరిగ్గా లేని 20 వాహనాలకు జరిమానా విధించారు. అంతేకాక ఆటో డ్రైవర్లకు పరిమితికి మించి ప్యాసింజర్స్ ను ఎక్కించుకోకూడదని సూచనలు చేశారు. దీంతోపాటు వరి కోతలకు వెళ్లే కూలీలను అధికలోడుతో వెళ్లడంతో వాళ్లని ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్యాసింజర్లను ఎక్కించుకొని వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : పంచాయతీ పరిధిలోని బంధలాయి చెరువు గ్రామంలోని ఆర్సీయం చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అవనిగడ్డ లోని కోటగిరి లంక ఆర్సీఎం చర్చ్ ఫాదర్ సురేష్ మెల్లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ మాట్లాడారు. ఉపదేశి డేవిడ్, సంఘ పెద్దలు గోరుముచ్చు కోటేశ్వరరావు, పరిశుద్ధ రావు, ఆరిగి సుబ్బారావు తోపాటు సంఘస్తులు పాల్గొన్నారు

కాకరవాయి మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-వత్సవాయి : మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏపూరి కృష్ణయ్య మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన గురువారం తుది శ్వాస విడిచారు. కాకరవాయి గ్రామ సర్పంచ్గా రెండుసార్లు పని చేశారు. వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కృష్ణయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు గూడా శంకర్, కాటేపల్లి రవి నంబూరి రవి, ఏసుపోగు శ్రీనివాసరావు, రేల్ల రామకృష్ణ, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, తదితరులు నివాళులు అర్పించారు.

నాణ్యమైన సేవలందించండి: ఇలక్కియ

ప్రజాశక్తి-గంపలగూడెం: రెవెన్యూ పరమైన సమస్యలు తలెత్తకుండా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఇలక్కియ పేర్కొన్నారు. గంపలగూడెంలో ఇప్పటి వరకు సేవలందించిన రెవెన్యూ కార్యాలయం శిథిలావస్థకు చేరి రికార్డులకు సైతం సరైన రక్షణ లేకపోవడంతో ప్రత్యామ్నాయ భవనం ఆవశ్యమైంది. పోలీస్ స్టేషన్ పక్కనే నిర్మితమై ఉన్న సచివాలయం -2 భవనం ఖాళీగా ఉండడంతో తాత్కాలికంగా ఆ భవనాన్ని వాడుకునేందుకు జిల్లా కలెక్టర్ నుండి అనుమతి లభించింది. గురువారం నూతన భవనాన్ని సబ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన భవనంలో రెవెన్యూ కార్యకలాపాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం సర్పంచ్ కోట

పుల్లమ్మ, ఎఎంసి చైర్మన్ రేగళ్ల వీరారెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురి, ఎంపీడీవో టి.నరస్వతి, తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి, పాల్గొన్నారు.

పశు సంవర్ధక రంగంలో వ్యవస్థాపకతపై అవగాహన

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరంలోని ఎన్టీఆర్ పశువైద్య కళాశాలలో 'పశు సంవర్ధక రంగంలో వ్యవస్థాపకత'పై అవగాహన కార్యక్రమం జరిగింది. శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, ఖాదీ, గ్రామీ ణ పరిశ్రమల మండలి సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చాయి. ఎన్టీఆర్ పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ పి.వి. యస్. కిశోర్ అధ్యక్షతన గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖాదీ, పరిశ్రమల మండలి రాష్ట్ర సంచాలకులు డాక్టర్ యస్ గ్రీఫ్ మాట్లాడుతూ ప్రధాని ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా పశువైద్యం లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు పశుపోషణ, చిన్న పరిశ్రమలు, సేవా రంగాలకు రుణాలను పొందాలని సూచించారు. వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సందీప్ వి.ఇంగ్లే మాట్లాడుతూ పశు సంవర్ధక రంగంలో నిరుద్యోగం లేకుండా చర్యలు తీసుకుం టామన్నారు. శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ జె.వి.రమణ, రిజిస్ట్రార్ ఆర్.వినూ, పాల్గొన్నారు.

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని విజ్ఞాన్ విద్యా సంస్థలలో స్పోర్ట్స్ మీట్ 2025-26 పోటీల ను గురువారం వైసిపి జగ్గయ్యపేట ఇంచార్జి, స్కూల్ సెక్రటరీ తన్నీరు నాగేశ్వరరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడల వలన పట్టుదల, ఆత్మ విశ్వాసం, ప్రణాళిక నైపుణ్యం పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలెక్స్, పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి రూ.73,432ల విరాళంగా అందజేశారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఇంటూరి జయగోపాల్ కుమారుడైన ఇంటూరి హరినాథ్ మొదటి నెల జీతం రూ.58,200, జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఒక భక్తుడు రూ.10,116లను ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కే.రవీంద్ర భరద్వాజ్కు అందజేశారు.

ఘనంగా 'మహానటి' జయంతి

విజయవాడ : నటనకు భాష్యం చెప్పిన మహానటి సావిత్రి 90వ జయంతిని ఆంధ్రప్రదేశ్ భాష సాంస్కృతిక శాఖ, రాష్ట్ర సజనాత్మకత, సంస్కృతి సమితి, మహానటి సావిత్రి సాహితీ సాహిత్య సాంస్కృతిక కళా పీఠం సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల నటులు, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ నాటక రంగం నుంచి వచ్చిన సావిత్రి స్వయం కషితో సినీ రంగంలో శిఖరాగ్రానికి చేరుకుందన్నారు. భౌతికంగా ఆ మహానటి లేకపోయినా ఆమె నటన శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. నడిచే నట నిఘంటువు సావిత్రి అని పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ (సత్యం) పేర్కొన్నారు. మహానటి స్ఫూర్తితో తరచూ కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని "కళాపీఠం" అధ్యక్షురాలు పి. విజయలక్ష్మి తెలిపారు. కా. జీఆర్కే - పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, న్యాయవాది వేముల హజరతయ్య గుప్తా, బి.వి.వీరభద్రరావు, ప్రసూనా రామన్, కె డేవిడ్ రాజు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక అతిథిగా దివంగత మాజీ ఎమ్మెల్యే వి.ఎం. రంగారావు తనయ వంగవీటి ఆశాకిరణ్ పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా సంగీత విద్వాంసులు కె.వి. బ్రహ్మానందం, ఫాజమాలకు సావిత్రి పురస్కారం అందజేశారు. స్వర్ణ యుగం నుంచి స్వర్ణోత్సవ కాలం వరకూ మహానటి నటించిన వివిధ చిత్రాల్లోని అపూర్వ గీతాలతో సంగీత విభావరి జరిగింది. రసూల్, సుధారాణి, శ్యాంప్రసాద్, శిరీష, శ్రేయ, విష్ణుప్రియ, రాజ్ కిషోర్, లక్ష్మణ్ నాయక్ తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు పాడిన తెలుగు హిందీ సినిమా పాటలు ప్రేక్షకుల్ని అలరించాయి.

రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి - తిరువూరు : ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ, ఆర్అండ్బి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖల నుండి తిరువూరు నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి రూ.43.3 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఈ నిధుల మంజూరుకు సంబంధించిన జీవో విడుదల కావడంతో నియోజకవర్గం అభివృద్ధికి మరొక పెద్ద అడుగు పడిందన్నారు. తిరువూరులోని తన కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల, టిడిపి నాయకులు గడ్డి కష్టారెడ్డి, వాకధాని లక్ష్మీనారాయణ, బొమ్మసాని మహేష్, జనసేన నాయకులు జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న ఆర్అండ్బి రోడ్డుకు జరుగుతున్న మరమ్మత్తు పనులను గురువారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆకస్మికంగా పరిశీలించారు. ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ తులసి కృష్ణారావు, మైనేని రాధాకృష్ణ, కానూరి కిషోర్, గట్టిడి దుర్గాప్రసాద్,18వ వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు,14 వ వార్డు కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, 9వ వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 31 నుండి విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన పోస్టర్ ఆవిష్కరణ విజయవాడలో జరిగింది. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా

ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్. సుప్రజ, సిఐటియు తూర్పు సిటీ ప్రధాన కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ కార్యదర్శి జైని.రత్నకుమారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-మైలవరం : నిర్మానుష్యంగా ఉండే ప్రదేశాల్లో ఉన్న ఆలయాలను టార్గెట్ చేసుకొని మైలవరం సర్కిల్ పరిధిలోని దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి రూ.27,50,050 విలువైన

వెండి, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం మైలవరం పోలీస్ స్టేషన్లో విజయవాడ రూరల్ డిసిపి బి లక్ష్మీనారాయణ, ఎసిపి వై.ప్రసాద్రావు వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వారి వివరాల మేరకు మైలవరం ప్రభుత్వాసుపత్రి వద్ద గురువారం వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న ఆరుమల్ల పురుషోత్తం (ఉమ్మడి కరీంనగర్ జగిత్యాల జిల్లా తెలంగాణ) తోపాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విచారణలో పురుషోత్తంతో పాటు మరో నలుగురు చోరీలకు పాల్పడుతున్నట్లు తేలింది. వీరవల్లి మండలం తేలప్రోలుకు చెందిన పొట్లూరి పద్మతో పురుషోత్తం సహజీవనం చేస్తూ ఏలూరు జిల్లా నూజివీడు మండలం సిద్ధార్థ నగర్లో నివాసం ఉంటున్నారు. నిర్మానుషంగా ఉన్న పరిసర ప్రాంతాల్లో దేవాలయాలను దొంగతనాలకు వీరు ఎన్నుకుంటున్నారు. అందుకోసం వీరితో పాటు మైలవరం మండలం వెలవడం తోలుకోడు రోడ్లో ఉంటున్న ఏకుల రవికుమార్, ఏకశిరి అభిలాష్, ఏకసిరి చిట్టెమ్మ ఐదుగురు కలిసి ఒక బృందంగా ఏర్పడి ఏడాది నుండి మైలవరం సర్కిల్ పరిధి లోని పలు ప్రాంతాల తోపాటు ఆగిరిపల్లి మండలం, ద్వారకాతిరుమల తదితర ప్రాంతాలలోని ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దొంగలను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న సొమ్మును రికవరీ చేసినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

'ది డైమండ్ స్టోర్ బై చందుభాయ్' ఆభరణాల ప్రదర్శన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : హైదరాబాద్కు చెందిన 'ది డైమండ్ స్టోర్ బై చందుభాయ్' సంస్థ ఆభరణాల ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు సంస్థ నిర్వాహకులు కొత్త శ్రీకాంత్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. రాజరిక సంప్రదాయాల నుంచి ప్రేరణ పొందిన అద్భుతమైన వారసత్వ వధువుల నగల



సమాహారాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. చారిత్రక 'ఏడు వారాల నగల' సంప్రదాయానికి ఆధునిక రూపు ఇచ్చిన ఈ ఏడు వారాల వజ్రాల- నవరత్నాల నగలను 22 వేలకుపైగా సహజ వజ్రాలు, శుద్ధమైన నవరత్నాలతో రూపొందించారని, వీటిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. శతాబ్దాల నాటి 'ఏడువారాల నగలు'సంప్రదాయాన్ని ఈ అసాధారణ ఆభరణం తిరిగి ప్రజల ముందుకు తీసుకొచ్చింది అన్నారు..

ఘనంగా బాల చైతన్య స్ఫూర్తి వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని చేగు విద్యాలయంలో గురువారం బాల చైతన్య స్ఫూర్తి విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పర్యవేక్షణలో ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ మీట్లో సుమారు 25 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో చేగు విద్యార్థులు రాణించి ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీని సాధించారు. ట్రోఫీని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ నుండి చేగు స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్ నరసింహ రావు, పిఈటి తారక్, నరేష్, వాసు, ఉపేంద్ర అందుకున్నారు.

సిఐటియు మహాసభను జయప్రదం చేయాలి

విజయవాడ : సిఐటియు మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ విజయవాడ బి.సెంట్ రోడ్డులో గురువారం హకర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం మహంతి మార్కెట్ దగ్గర మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా వ్యవహరిస్తోందని, కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులను కట్టుబానిసలుగా చేయాలని ఆలోచన దుర్మార్గమని అన్నారు. మన రాష్ట్రంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ముక్కలు చేసి అమ్మాలని విశ్వ ప్రయత్నం చేస్తుందని, కూటమి ప్రభుత్వం విద్యుత్తు రంగాన్ని ప్రైవేటు వ్యక్తులు చేతులు పెట్టేందుకు ప్రణాళిక చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో జరుగున్న సిఐటియు మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ సభకు విజయవాడ నుండి అన్ని రంగాల కార్మికులు వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఎం.సోమేశ్వరరావు, హకర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు, బేవరా వెంకటేశ్వరరావు,సి. హెచ్ మురళి, కార్య నిర్వహణ కార్యదర్శి బి.లక్ష్మణ్, స్రవంతి, మస్తాన్, రాణి, పాల్గొన్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి బి.గోవిందు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల సమస్యలతో పాటు ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కరణ కోసం సిఐటియు పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి యం.బాబురావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు శ్రీను,వీరయ్య, గోపి,నాగేశ్వరరావు, వెంకన్న, పైడయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీసెంట్ రోడ్డులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

విజయవాడ సిటీ: విశాఖపట్నంలో జరుగనున్న సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలని ముఠా వర్కర్ యూనియన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్లు కోరాయి. గురువారం వన్‌టౌన్ కొత్తపేటలోని ఎం.హెచ్ శ్రామిక భవన్లో సిఐటియు మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు జి.చౌదరి, సిహెచ్ దాసు, కె.శంకరయ్య, సుధాకర్‌రెడ్డి, ఎస్.డి.కరిముల్లా, ఎస్.సుబ్బారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు అన్నింటిని నిర్వీర్యం చేసే లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

భవిష్యత్తులో మానవ రోబో పాత్ర కీలకం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : మారుతున్న సాంకేతిక ప్రపంచంలో హ్యూమనాయిడ్ రోబోలు పరిశ్రమలు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి కీలకంగా మారతాయని ప్రముఖ రోబో విజ్ఞాన శాస్త్రవేత్త, ఎడ్యుబోటిక్స్ బిజినెస్ మేనేజర్ కె.సందీప్ అన్నారు. ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్, భారత ప్రభుత్వ ఎంహెచ్‌ఆర్‌డి ఇన్నోవేషన్ సెల్ సహకారంతో కెబిఎన్ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఎఐ హ్యూమనాయిడ్ రోబో అంశంపై మూడు రోజుల కార్యశాల ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ మాట్లాడుతూ హ్యూమనాయిడ్ విద్యార్థులు రోబోల ప్రోగ్రామింగ్, డిజైన్, సెన్సర్ టెక్నాలజీ, ఏ ఐ ఆల్గోరిథమ్స్ నేర్చుకోవడం ద్వారా భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చుని సూచించారు. రోబోటిక్స్ ట్రైనర్ ఎస్. కె రియాజ్ మాట్లాడుతూ రోబోట్‌ల నిర్మాణం, అవి పనిచేసే విధానం, అవసరమైన భాగాలు, సెన్సర్లు, మోటార్లు, కంట్రోలర్లు వంటి మూలకాలను అర్థం చేసుకోవడం తదితర అంశాలు వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పుస్తకాల్లో చదువుకునే అంశాలకు వ్యవహార అన్వయం ఎలా చెయ్యాలో ఈ కార్యశాల ద్వారా నేర్పిస్తామన్నారు. కార్యక్రమంలో హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలన అధికారి డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎల్. రమేష్, డాక్టర్ ఎం. వెంకటేశ్వర రావు, విభాగాధిపతి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన 42 ప్లాట్ల బాధితులు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైయస్ జగన్‌ను విజయవాడ జోజినగర్ ఇళ్ళ కూల్చివేత బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పక్కా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో కొనుగోలు చేసి బ్యాంకుల ద్వారా రుణం తీసుకుని భవనాలు నిర్మించుకుంటే నిర్దాక్షిణ్యంగా పడగొట్టి రోడ్డుపాలు చేశారని జగన్ వద్ద కన్నీటి పర్యంతం అయ్యారు. దీంతో జగన్ స్పందిస్తూ బాధితులకు వైసిపి అండగా నిలుస్తుందని, అవసరమైన న్యాయ సహాయం అందిస్తుందని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భవానీలకు అన్నప్రసాద వితరణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడలో భవానీ దీక్ష విరమణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నాలుగు స్తంభాల సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ బడుగు గణేష్, నాగేంద్రస్వామి బాల భక్త సమాజం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ పాల్గొన్నారు. గత 16 ఏళ్లుగా భవానీ లకు అన్న ప్రసాద వితరణ నిర్వహించడం అభినందనియమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, నాగేంద్రస్వామి బాల భక్త సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

43వ డివిజన్‌లో ప్రజాదర్బార్

ప్రజాశక్తి- విజయవాడ సిటీ: టిడిపి ఆదేశాల మేరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్ ఊర్మిళ నగర్, డివిజన్ పార్టీ కార్యాలయంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ఫతాఉల్లాహ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలాంకి, క్లస్టర్ ఇంచార్జ్ ఆలుగండ్ల సుబ్బారెడ్డి, స్థానిక డివిజన్ అధ్యక్షులు మోరబోయిన రాంబాబు పాల్గొన్నారు. 43వ డివిజన్ ప్రజల నుంచి పెన్షన్స్, ఇళ్ల స్థలాలు, సిఎం రిలీఫ్ ఫండ్, రేషన్ కార్డులు మంజూరు కోసం ఆర్జీలు వచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు.

న్యూ ఆంధ్రా మోటార్ ట్రక్కర్స్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆటోనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ ఆంధ్ర మోటార్స్ ట్రక్కర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర పిజెఆర్ఎస్ మహారధి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం 2026 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ లారీల ఫిట్నెస్ ఛార్జీల పెంపును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజుల్లో తమ సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశామని, సమస్యను పరిష్కరించుకుంటే మళ్లీ యజమానులు అందరూ సమావేశమై భవిష్యత్తు నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఆయన చెప్పారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబి శేషగిరి మాట్లాడుతూ రవాణా శాఖ అధికారులు కేవలం ఒక సంఘానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని తమ సంఘాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి బి వి నరసింహారావు, వ్యవస్థాపకులు చిన బాబు, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ గరికపాటి భాస్కర్ రావు, సభ్యులు వరప్రసాద్ , గంగుల శ్రీనివాస్,సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలతో బోధనలో నైపుణ్యం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : సాధారణ బోధనకు అదనంగా తమ అంశాల్లో అధ్యాపకులు పరిశీలన, పరిశోధన నిర్వహించడం ద్వారా బోధన నైపుణ్యాలు పెరుగుతాయని ప్రముఖ శాస్త్రవేత్త, భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చదరం శివాజీ అన్నారు. కెబిఎన్ కళాశాల రీసెర్చ్ సెల్ ఆధ్వర్యంలో గురువారం అధ్యాపకులకు పరిశోధన విధానాలు - ఆధునిక పరిజ్ఞానం అంశంపై సదస్సు నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న శివాజీ మాట్లాడుతూ ఇంటర్ డిసిప్లినరీ విధానంలో చేసే అధ్యయనాలు, పరిశోధనలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ బోధనతోపాటు సమాజ సమస్యల పట్ల అధ్యయనం, పరిశోధన చేసినప్పుడే అధ్యాపక వత్తి పరిపూర్ణమవు తుందన్నారు. హిందూ హైస్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, ఐక్యుఎసి కో ఆర్డినేటర్ షమీమ్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు కాలేజీలో జాతీయస్థాయి హ్యాకథాన్

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో మైండ్ స్ప్రింట్ 2కె25 అనే 36 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్ గురువారం ప్రారంభమైంది. గురు, శుక్రవారాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా భారతీయ శాస్త్రవేత్త డీఎస్టిటి డాక్టర్ శివాజీ చందరం, గౌరవ అతిథిగా రోటేరియన్ వంకదారు చంద్రశేఖర్ హాజరైయ్యారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించటానికి హ్యాకథాన్లు ఉపయుక్తమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. సి.ఎ. చిత్తా అమర్ సుధీర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

నేటి నుండి ఎపి ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఎపి చాంబర్స్ బిజినెస్ ఎక్స్పోలో భాగంగా 'టూరిజం రంగంలో అభివృద్ధి' అనే అంశంపై ఈ నెల 12న నగరంలోని ఎస్.ఎస్. కన్వెన్షన్ హాల్‌లో సదస్సు జరుగుతుందని ఎపి చాంబర్స్ టూరిజం కమిటీ చైర్మన్ ఆర్.వి.స్వామి తెలిపారు. గుణదలలోని హెటల్ హయత్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను తెలిపారు. రాష్ట్రం టూరిజం కేంద్రంగా అభివద్ధి చేసేందుకు ప్రభుత్వం కషి చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే హోటల్ రంగం విస్తరించడానికి, టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. టూరిజంపై సదస్సు నిర్వహించడం వలన రాష్ట్రానికి వచ్చే సంస్థల గురించి తెలుస్తుందని అన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఎపి చాంబర్స్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు కె.లక్ష్మీ నారాయణ, జిఆర్‌టి హోటల్ చైర్మన్ చరణ్ పాల్గొన్నారు.

పతకం సాధించిన ఆంధ్రా జట్టు

నేషనల్ రోలర్ స్కేటింగ్ హాకీలో ఎపికి పతకాలు

కెప్టెన్ సంజీవ్ కుమార్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 5 నుండి 15వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న 63వ నేషనల్ రోలర్ స్కేటింగ్ హాకీ ఛాంపియన్‌షిప్ - 2025 పోటీల్లో ఆంధ్రా టీమ్ ఆరు పతకాలను సాధించింది. వీటిలో గోల్డ్ మెడల్ 1, సిల్వర్ మెడల్స్ 4, బ్రాంజ్ మెడల్ ఒకటి ఉన్నాయి. 12-15 ఏళ్ల సబ్ జూనియర్స్ మిక్స్డ్ టీం విభాగంలో క్యాంస్య పతకాన్ని దక్కించుకుంది. ఈ టీమ్‌కు కెప్టెన్‌గా విశాఖపట్నంనకు చెందిన అంబటి సంజీవ్ కుమార్ వ్యవహరించి మెడల్ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో పోటీలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి.

మలబార్ షోరూంలో మైన్ డైమండ్ షో ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎంజి రోడ్డులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో మైన్ డైమండ్ ప్రదర్శన గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా మలబార్ షోరూం మార్కెటింగ్ మేనేజర్ ఖాసిం మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10 శాతం ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చున్నారు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ధిపొందవచ్చని తెలిపారు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉందని తెలిపారు. ఈ ఆఫర్ 2026 జనవరి 18వ తేదీ వరకు వినియోగదారులు పొందవచ్చున్నారు. ఈ ప్రదర్శన ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.

తిరువూరులో చోరీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు సాయిరాఘవ ఎస్టేట్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఒక ఇంటి తాళం పగలగొట్టి వెండి, బంగారం ఆభరణాలు దొంగిలించారు. గురువారం రాత్రి సమయంలో లలితా ఫోటో స్టూడియో నిర్వాహకులు కష్ణ హైదరాబాద్‌లో ఉంటున్న కుమారుడి అయ్యప్ప పడిపూజకు భార్యతో కలిసి వెళ్లారు. దీనిని పసికట్టిన దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇంటి తాళాలు పగలగొట్టి బీరులో ఉన్న 100 గ్రాముల వెండి, నాలుగు గ్రాముల బంగారాన్ని అపహరించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శాతకర్ణి తెలిపారు.